*Telugu*

# Public Libraries

## మీ ప్రజా గ్రంథాలయానికి స్వాగతం

న్యూ సౌత్ వేల్స్ లో ప్రజా గ్రంథాలయాలు ఉచితం.

వచ్చి మరింత తెలుసుకోండి:

- అనేక విషయాలపై పుస్తకాలు – కళలు, క్రీడలు, సంగీతం, విజ్ఞాన శాస్త్రము ఇంకా మరెన్నో
- నవలలు మరియు సాహస కథలు వంటివి ఆనందం కోసం చదవడానికి పుస్తకాలు
- పత్రికలు, వార్తాపత్రికలు, DVDలు మరియు CDలు
- పిల్లల పుస్తకాలు
- ఆంగ్లము నేర్చుకోవడానికి పుస్తకాలు మరియు ఇతర వనరులు
- అంతర్జాల (ఇంటర్నెట్) సౌలభ్యం
- పెద్దలు మరియు పిల్లలకు ఆంగ్లము మాత్రమే కాకుండా ఇతర భాషలలో పుస్తకాలు
- మీరు చదువుకోవడానికి అనువైన విషయాలు లేదా కూర్చొని చదువుకోవడానికి అనువైన స్థలం

NSW రాష్ట్ర గ్రంథాలయం నుండి 40కి పైగా భాషల్లో పుస్తకాలు అన్ని ప్రజా గ్రంధాలయాల ద్వారా అందుబాటులో ఉన్నాయి. మీ గ్రంథాలయ అరలలో మీ భాషలో పుస్తకాలు లేకుంటే, రాష్ట్ర గ్రంథాలయం నుండి మీ కోసం కొన్నింటిని తీసుకురావాలని పుస్తకశాలాధికారి (లైబ్రేరియన్)ని అడగండి.

**ఇది ఉచిత సేవ.**

మీరు మీ స్థానిక ప్రజా గ్రంథాలయంలో గమనించగలరు:

- వ్యక్తులు మీ భాష మాట్లాడకపోయినా మీకు సహాయం చేస్తారు
- అన్ని వయసుల వారి కోసం వివిధ రకాల సేవలు మరియు కార్యకలాపాలు.

**గ్రంథాలయం తెరిచే వేళలు:** సాయంత్రాలు మరియు వారాంతాల్లో ప్రతీ గ్రంథాలయానికి మారుతూ ఉంటాయి.

**ఇందులో చేరడం చాలా సులభం**. మీరు నివసిస్తున్న లేదా పని చేసే ప్రదేశానికి సమీపంలో ఉన్న గ్రంథాలయానికి మీ పేరు మరియు ప్రస్తుత చిరునామాతో ఉన్న ఒక గుర్తింపు పత్రాన్ని తీసుకెళ్లండి. పిల్లలు చేరడానికి సాధారణంగా తల్లిదండ్రుల సంతకం అవసరం.

## ప్రజా గ్రంథాలయాలు అందరికోసం: మీకు, మీ కుటుంబ సభ్యులకూ మరియు మీ స్నేహితులకు

న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర గ్రంథాలయం వారిచే రూపొందించబడింది.

www.sl.nsw.gov.au 2022